# మాదిరెడ్డి సులోచన

# జీవనయాత్ర



# జీవనయాత్ర

(నవల)

మాదిరెడ్డి సులోచన

నవోదయ పబ్లిషర్స్
కారల్‌మార్క్స్ రోడ్డు
విజయవాడ - 2

**JEEVANA YATRA** (Novel)
Madireddi Sulochana

C Madireddy Ramakrishna Reddy, USA

October, 2006

ఈ పుస్తకం పై వచ్చే రాయల్టీ
**కరుణశ్రీ సేవాసమితి**
(హైదరాబాద్) వారికి చేరుతుంది.

*Published by :*
Navodaya Publishers
Karl Marx Road
Vijayawada - 520 002
Phone : (0866) 2573500

*Laser Type Setting :*
**Sri Sri Printers**
Vijayawada - 520 002

*Printed at :*
**Nagendra Press**
Suryaraopet, Vijayawada - 520 002

*Price :*
Paperback : Rs. 90/-
Hord Bound : Rs. 130/-

# మా మనవి

తిరిగి యిన్నేళ్ళకు మాదిరెడ్డి సులోచన నవలలు మీ ముందుకు వచ్చాయి. దాదాపు నలభై యేళ్ళ క్రితం ఏ పాప్యులర్ వీక్లీ చూసినా మాదిరెడ్డి సీరియల్ కనిపించకుండా వుండేది కాదు. అచ్చమైన తెలంగాణా వాతావరణం, పొందికైన మానవ సంబంధాలూ ఆమె సాహిత్యంలో కనిపిస్తాయి. వాసిలోనూ, రాసిలోనూ కూడా సులోచన రచనలు ఎన్నతగినవే. ఆమె అకాలమరణం పాలు కాకుండా వుంటే, మరెన్ని మంచి నవలలు రాసి వుండేవారోననేది ఊహకు మాత్రమే మిగిల్చి వెళ్ళిపోయారు.

ఇప్పుడు, అంటే నూతన సహస్రాబ్ది తొలిదశకంలో యీ నవలల్ని చదువుతున్నపుడు కొన్ని కొన్ని సందర్భాలు పాఠకులకు అసహజంగా వున్న భావన కలిగే అవకాశం వుంది. ఎందుకంటే గడచిన నలభై సంవత్సరాలలో ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ఆనాటి రూపాయికి, నేటి రూపాయికి పొంతన లేదు. కొన్ని వూళ్ళపేర్లు, కొన్ని మాటలు అర్థాలు సైతం మారిపోయాయి. వేషధారణ మారింది. దూరాలు తగ్గిపోయాయి. భూగోళం గుప్పెట్లో వొదిగిపోయింది. ఆనాడు వంద రూపాయలంటే చాలా పెద్ద మొత్తం. నేడు అది చిల్లరడబ్బు. కనుక ఇలాంటివి మాదిరెడ్డి నవలలో తారసపడినప్పుడు విజ్ఞులైన మా పాఠకులు కాలంతో అన్వయించుకుని అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాము. ఆచార వ్యవహారాలలో, మాటతీరులో ఎన్నో మార్పులు వచ్చాయి. గత పదిహేను యిరవై సంవత్సరాలలో యీ మార్పు అత్యంత వేగంగా జరిగింది.

ప్రేమ, ద్వేషం, స్వార్థం లాంటి ముడిదినుసుకు యెన్ని తరాలు గడిచినా చలనం వుండదు. అందుకే మాదిరెడ్డి సులోచన కాల్పనిక సాహిత్యంలో మౌలిక అంశాలు నేటికీ నూతనంగానే వుంటాయి. మా సంస్థ 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన తరుణంలో జీవిత విలువలను ప్రోది చేసిన మాదిరెడ్డి నవలలను పునర్ముద్రించడం మాకెంతో ఆనందంగా వుంది. తెలుగు పాఠకులు సొంతం చేసుకుని, చదివి ఆనందిస్తారని మా ఆకాంక్ష.

విజయవాడ నవోదయ పబ్లిషర్స్

1.10.2006

# జీవన యాత్ర

సుబ్బారావు బద్ధకంగా కళ్ళు విప్పాడు. ఇంట్లో గల్లంతు. చంద్రం, కమలలు కాబోలు అరుస్తున్నారు. పిన్ని వాళ్ళను అదమాయిస్తున్నది. పిన్ని ఇంత తొందరగా లేచిందేమబ్బా! అని ఆశ్చర్యపోయాడు. లేచి దొడ్లో కొచ్చాడు. చంద్రం, కమల క్రొత్తబట్టలు వేసుకని హడావుడిగా తిరుగుతున్నారు. ముఖం కడుక్కొని ఇంట్లోకి వచ్చాడు. పిన్ని ఎదురుపడింది. ఆమె కూడా ఉప్పాడ జరీచీర కట్టుకొని, తలలో పూలు పెట్టుకొని ముస్తాబయింది.

బయటి గదిలోకివచ్చి కమలను పిలిచాడు రహస్యంగా.

"ఎక్కడికే ప్రయాణం?"

"మరే అన్నయ్యా! మరే.......!"

"నీ మరేను తగలెయ్యా! ఎక్కడికే అంటుంటే?"

"అయితే నే చెప్పను పో!" పరుగెత్తబోయింది కమల. సుబ్బారావు కమలను గట్టిగా పట్టుకున్నాడు.

"చెప్పమ్మా. మా చిట్టివి కదూ! మా కమల బంగారుతల్లి!" కమల వుబ్బిపోయింది.

"మరీ, మనత్తావాళ్ళ ఊరికట. అక్కడ ఒదిన వుందట. అమ్మ, నాన్న, నేను, చంద్రం వెళ్ళి చూచి వస్తామట. అమ్మ చెప్పింది" అంటూ తల్లి దగ్గరకు తుర్రుమందా పిల్ల.

సుబ్బారావు హృదయం కలుక్కుమంది. తన పెళ్ళి విషయం తనకే తెలియదు. తనో ప్రాణం వున్న బొమ్మ!

సుబ్బారావు చాలా దురదృష్టవంతుడు. ఐదవ ఏటనే తల్లిని కోల్పోయాడు. తండ్రి గోపన్నపంతులు మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. మంగమ్మ గోపన్నపంతుల్ని కొంగున ముడి వేసుకుంది. తను అతి బీద కుటుంబములో నుండే వచ్చింది. అతిశయం, ఆడంబరం ఎక్కువ. సుబ్బారావంటే అసహ్యం!

గోపన్నపంతులు పడుచు పెళ్ళాం వైపే. అది లోకసహజం. ఎక్కడో పుణ్యాత్ములు తప్ప. తండ్రి నిర్లక్ష్యంతోను, తల్లి తిట్లు, దీవెనలతోను, మెట్రిక్యులేషను పాస్ అయ్యాడు. చదువుకు ఉద్వాసన చెప్పి ఉద్యోగం చేసుకోమన్నారు. మహబూబ్ నగర్‌లో వీరి నివాసం. కొడుకును ఇంకా పైకి చదివించే స్థితిలో ఉన్నారు గోపన్నగారు. పొలం, స్వంత ఇల్లు ఉన్నాయి. ఆ రోజులలో మెట్రిక్యులేషన్ గొప్ప చదువు. పద్ధెనిమిది సంవత్సరాలు నిండిన సుబ్బారావు ఉద్యోగం రాగానే ఆనందంగా చేరాడు.

కొడుకు సంపాదిస్తున్నాడు. ఇంట్లో పని పాటలు చేయడానికి కోడలు అవసరమనిపించింది మంగమ్మకు. తమకు దూరం చుట్టాలు, మరియు తెలిసినవారి అమ్మాయి ఉందని తెలుసుకుంది. భర్తను ఒప్పించి పెళ్ళిచూపులకు తయారయ్యారు. మాటమాత్రమైనా సుబ్బారావుతో చెప్పలేదు. తన ఇద్దరు పిల్లలంటే మంగమ్మకెంతో ముద్దు. వాళ్లకు అన్న అంటే చాలా ప్రేమ.

## 2

"శాంతా! ఒసేయ్ శాంతా!"

"వస్తున్నా పిన్నీ" అంటూ చేతిలోని చాదక్రింద పడవేసి ఇంట్లోకి వచ్చింది శాంత.

"నీళ్ళు తోడడం ఇంకా అవలేదూ?"

"అయిపోవచ్చాయి పిన్నీ, ఇంకా రెండు బిందెలయితే చాలు."

"ప్రొద్దుటి నుండి నీళ్ళు తోడుతున్నావు ఇంకా పూర్తికాలేదంటే తల పగలగొట్టుకోనా? నీవెక్కడ దాపురించావే నా ప్రాణానికి?" అంటూ శాంత బుగ్గ గట్టిగా పిండింది. కిక్కురుమనలేదా పిల్ల. బాధంతా కన్నీళ్ళ రూపంలో బయటికొచ్చింది.

"పైగా ఏడుపు! దరిద్రముఖందానా! వెళ్ళి నీళ్ళ పని తెమల్చి రా. అవతల పెళ్ళివారొచ్చే వేళయింది."

శాంత కన్నీళ్ళు తుడుచుకుంటూ వెళ్ళిపోయింది.

"శాంతీ! ఎక్కడున్నావమ్మా!" ఆప్యాయంగా పిలిచారు శాస్త్రిగారు.

"పిలిచావా, తాతా!" చేతులు తుడుచుకుంటూ శాంత వచ్చింది. శాంత ముఖము పరిశీలనగా చూసిన శాస్త్రిగారి కనుబొమలు ముడిపడ్డాయి.

"ఇలా రా తల్లీ!" శాంత దగ్గరగా వచ్చింది.

ప్రేమాదరణలు లభించేది తాతగారి దగ్గరే.

"చెంప అలా కందిపోయిందేమమ్మా?"

"దురదపెడితే గోకాను తాతా!" అంది నిజం చెప్పడం ఇష్టంలేక.

శాస్త్రిగారు గ్రహించగలిగారు జరిగిన విషయం. శాంతను దగ్గరగా తీసుకొని తల నిమిరారు.

"అయ్యో! ఇంకా ఇక్కడే వున్నావా శాంతా! వాళ్ళొచ్చే వేళయింది. రా జడ వేస్తాను" ఆప్యాయం ఒలకబోసింది పిన్నమ్మ.

"లక్ష్మీనర్సమ్మా! నీ కెన్నిసార్లు చెప్పాను, శాంత ఒంటిమీద చెయ్యి వెయ్యొద్దని! దాన్ని తల్లీ, దండ్రి ఎంత ప్రేమగా పెంచుకున్నారు? అదృష్ట వంతులు! ఏదీ చూడకుండా వెళ్ళిపోయారు. నా ఖర్మ ఇవన్నీ చూస్తూ ఇంకా బ్రతికే ఉన్నాను" ముసలాయన గొంతు పూడుకుపోయింది. మామగారి మాటలకు ఉడికిపోయింది లక్ష్మీనరసమ్మ. కోపంగా శాంతవైపు చూసింది.

"ఇప్పుడు నిన్ను కొట్టానా శాంతమ్మ తల్లీ! తాతతో ఫిర్యాదు చేశావా?" గట్టిగా అరిచింది లక్ష్మీనరసమ్మ.

నా తల్లిది పెద్ద బుద్ధి లక్ష్మీనరసమ్మా! దురదపెడితే గోకాను అని చెప్పింది. అదంటే నీ కెందుకమ్మా అంత కోపం? మనమేమీ పెట్టటం లేదుగా దాని తండ్రి ఆస్తి ఉంది...."

"నేనేమన్నానని ఇన్ని మాటలంటున్నారు?" అంటూ ఎగచీదడం మొదలు పెట్టింది లక్ష్మీనరసమ్మ.

"శాంతీ! జడలేసుకో తల్లీ! మీ అమ్మ పట్టుచీర తీసి కట్టుకో అమ్మా!" అని "అదృష్టముండి ఈ సంబంధం స్థిరపడితే నీ చెర వదులుతుందమ్మా" లాలనగా మనుమరాలి నుదురు ముద్దు పెట్టుకున్నారు శాస్త్రిగారు.

మామగారి మాటలు ములుకుల్లా గుచ్చుకున్నాయి లక్ష్మీనరసమ్మ హృదయానికి. ఆయన ఎదురుగా లేకుంటే శాంతపై పగ తీర్చుకొనేదే. ఆయన ముందు శాంతను పల్లెత్తుమాట అనడానికి సాహసం లేదు. హృదయం భగ

భగ మండసాగింది. కిష్టయ్యగారు ఇంట్లోకొచ్చారు. భర్తను చూడగానే కోపం ఇంకా ఎక్కువైంది లక్ష్మీనరసమ్మకు. భర్తవైపు ఒక తీక్షణమైన చూపు విసిరి లోపలికి వెళ్ళిపోయింది.

పదిన్నరకు గోపన్నపంతులుగారు, మంగమ్మ, కమల, చంద్రంతో పాటు బండి దిగారు. శాస్త్రిగారు, కిష్టయ్యగారు ఎదురేగి ఆదరంగా ఆహ్వానించారు. మంగమ్మ మొగపెళ్ళివారి ఠీవితో నడుస్తూ వచ్చింది. లక్ష్మీనరసమ్మ ఎదురొచ్చి ఇంట్లోకి తీసుకువెళ్ళింది. మొగవాళ్ళు బయటి గదిలో కూర్చున్నారు. ఆడవాళ్ళు లోపలిగదిలో చాపలపై కూర్చున్నారు. మంగమ్మ ఇంటిని డేగకళ్ళతో చూడసాగింది. అందరూ లోకాభిరామాయణంలో పడ్డారు. మంగమ్మే అడిగింది.

"ముహూర్తం దాటిపోతుంది ఒదినా! అమ్మాయిని పిలవండి.''

"శాంతా! ఇలా రా తల్లీ!'' అని ఆప్యాయం ఒలకబోస్తూ పిలిచింది లక్ష్మీనరసమ్మ. అడుగులు తడబడగా గదిలోకి వొచ్చింది శాంత. పదకొండేళ్ళ శాంతకు తల్లి పట్టుచీర కట్టుకోవడం చాత కాలేదు. అడ్డదిడ్డంగా చుట్టబెట్టు కుంది. పచ్చని శరీర ఛాయ, చక్రాల్లాంటి కళ్ళు, కొనదేలిన ముక్కు, గుండ్రని ముఖం, నాగుపాములాంటి జడ, విశాల లలాటంలో ఎర్రనిబొట్టు. అందానికి మారుపేరు శాంత. ఆ పిల్లను చూసి చంద్రం, కమల ముగ్ధులయ్యారు. మొదటి చూపులోనే ఆ పసి హృదయాలు రెండు ఆమె స్నేహంకొరకు తహతహ లాడాయి. మంగమ్మ గుడ్లప్పగించి చూడసాగింది. అమ్మాయి ఎలా వున్నా ఒప్పుకోవాలి అనుకుని వచ్చిన తమకు, ఇంత అందమైన పిల్ల తటస్థపడిం దేమిటి?

"కూర్చోరాదూ!'' లక్ష్మీనరసమ్మ గొంతు విని తేరుకుంది మంగమ్మ. శాంత వదిగి తలవంచుకుని చాప చివర కూర్చుంది. భర్తను పిలుచుకు రమ్మని చంద్రానికి పురమాయించింది.

గోపన్న పంతులుగారు శాంత ముగ్ధమోహన రూపాన్ని చూసి మురిసిపోయాడు. భర్త ప్రసన్నవదనము చూసి మూతి త్రిప్పుకుంది మంగమ్మ.

"నీ పేరేమిటమ్మా?''

"శాంత'' అన్నది సిగ్గుతో ముకుళించుకుపోతూ.

"చదువుకున్నావా తల్లీ?'' మళ్ళీ అడిగారు పంతులుగారు. శాంత

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1110**

* * *

**Read other books of Madireddy Sulochana @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=281**